**DAY – 4 – SESSION – 2 – SET – H (SOCIAL)**

పేపర్ - 2 - సెట్ - 7

1. In child development this stage is called as "Teen age"

   1. Late Childhood
   2. Adulthood
   3. Pubescent
   4. Early Adolescence

   పిల్లల వికాసంలో 'టీన్ ఏజ్' గా పిలవబడే దశ

   1. ఉత్తర బాల్యదశ
   2. వయోజన దశ
   3. యవ్వనారంభ దశ
   4. పూర్వ కౌమారదశ

2. Number of processes that cause development in infants proceeds internally and on one day suddenly appears visually– Developmental principle involved in this is.

   1. Development is cumulative
   2. Development proceeds from general to specific
   3. Development proceeds in definite direction
   4. Development is an interaction

   వికాసానికి కారణమైన ఎన్నో ప్రక్రియలు శిశువులో అంతర్గతంగా జరుగుతూ ఉండి, హఠాత్తుగా ఒకరోజు బయటికి కనిపిస్తాయి - ఇందులోని వికాస సూత్రం

   1. వికాసం సంచితమైనది
   2. వికాసం సాధారణ దిశ నుంచి నిర్దిష్టదిశగా సాగుతుంది
   3. వికాసం ఒక కచ్చితమైన దిశగా సాగుతుంది
   4. వికాసం ఒక పరస్పర చర్య

3. One of the following is not the element of personality

1. Health of a person
2. Academic achievement of a person
3. Observation of a person
4. School through which person acquires education

కింది వానిలో మూర్తిమత్వ మూలకం కానిది

1. వ్యక్తి ఆరోగ్యం
2. వ్యక్తి విద్యాసాధన
3. వ్యక్తి పరిశీలన
4. వ్యక్తి విద్యను ఆర్జించే పాఠశాల

4. The Piagets cognitive stage in which searching process starts in the child to find his mother when she was not seen.

1. Pre-operational stage
2. Sensory –motor stage
3. Concrete operational stage
4. Formal operational stage

తల్లి కనిపించకపోతే పిల్లవాడు తన తల్లిని వెదకడం ప్రారంభమయ్యే పియాజే సంజ్ఞానాత్మక దశ

1. పూర్వ ప్రచాలక దశ
2. ఇంద్రియ చాలక దశ
3. మూర్త ప్రచాలక దశ
4. అమూర్త ప్రచాలక దశ

5. Ramesh wants to eat the fruit that is on the tree but fears that he may fell down if he climbs the tree - the conflict here is

1. Approach - Avoidance
2. Avoidance - Avoidance
3. Approach – Approach
4. Dual Approach - Avoidance

రమేష్‌కు చెట్టుపైనున్న పండు తినాలని ఉంది, కానీ, చెట్టు ఎక్కితే పడతానేమోనని భయపడుతున్నాడు - ఇక్కడ సంఘర్షణ

1. ఉపగమ - పరిహార
2. పరిహార - పరిహార
3. ఉపగమ - ఉపగమ
4. ద్వి ఉపగమ - పరిహార

6. A woman and a man thought of marrying, but their elders have not agreed for their marriage as their castes are different. Here the obstacle faced by them is.

1. Physical environmental
2. Social environmental
3. Physical
4. Mental

ఒక స్త్రీ, పురుషుడు వివాహం చేసుకోవాలనుకున్నారు. కానీ వారి కులాలు వేరవడం వల్ల వారి పెద్దలు వారి వివాహానికి అంగీకరించలేదు. ఇక్కడ వారికి కలిగిన ఆటంకం

1. భౌతిక పరిసర సంబంధమైనది
2. సాంఘిక పరిసర సంబంధమైనది
3. శారీరకమైనది
4. మానసికమైనది

7. An issue or an activity that a person feels as very important experience - is his

1. Attitude
2. Interest
3. Aptitude
4. Creativity

ఒక విషయం లేదా ఒక కృత్యం ఒక వ్యక్తికి అతి ముఖ్యమనిపించే ఒక అనుభూతి అనేది అతని

1. వైఖరి
2. అభిరుచి
3. సహజ సామర్థ్యం
4. సృజనాత్మకత

8. A teacher wants to find out the relation between the time spent by the children to study and the marks they secured. But due to differences in concentration of the children he is not able to get correct result - Here concentration of children is.

1. Dependent variable
2. Independent variable
3. Intervening variable
4. Experimental variable

ఒక ఉపాధ్యాయుడు పిల్లలు చదివే సమయానికి మరియు వారు పొందే మార్కులకు మధ్యగల సంబంధాన్ని కనుక్కోవాలనుకుంటున్నాడు, కానీ, పిల్లల ఏకాగ్రతలో తేడాలవల్ల సరైన ఫలితాన్ని సాధించలేకపోయాడు - ఇక్కడ పిల్లల ఏకాగ్రత అనేది

1. పరతంత్రచరం
2. స్వతంత్రచరం
3. జోక్యం చేసుకునేచరం
4. ప్రయోగచరం

9. According to this theory of intelligence a person who is having good intelligence in Science can also have the same intelligence in other fields such as Mathematics, Language, Social, Arts and Music also.

1. Group factor theory
2. Multi factor theory
3. Two-factor theory
4. Unifactor theory

ఈ ప్రజ్ఞాసిద్ధాంతం ప్రకారం ఒక వ్యక్తి విజ్ఞానశాస్త్రంలో మంచి ప్రజ్ఞను కలిగి ఉంటే అతడు గణితం, భాష, సాంఘికశాస్త్రం, చిత్రకళ, సంగీత రంగాలలో కూడా అదే రకమైన ప్రజ్ఞను కలిగి ఉంటాడు.

1. సామూహిక కారక సిద్ధాంతం
2. బహుకారక సిద్ధాంతం
3. ద్వి కారక సిద్ధాంతం
4. ఏక కారక సిద్ధాంతం

10. A girl who is preparing for a Medical entrance imagines that she had became a doctor, got a good practice and earning lot of money - Defense mechanism adopted by the girl.

1. Fantasy
2. Identification
3. Compensation
4. Rationalization

మెడిసిన్ ఎంట్రెన్స్‌కు ప్రిపేర్ అవుతున్న అమ్మాయి తను డాక్టర్ అయిపోయినట్లుగా, మంచి ప్రాక్టీస్ జరుగుతున్నట్లు దండిగా డబ్బు సంపాదిస్తున్నట్లు ఊహించుకోవడం

1. స్వైరకల్పన
2. తాదాత్మ్యకరణం
3. పరిహారం
4. హేతుకీకరణం

11. One of the following statement is wrong according to Noam Chomsky.

1. Children possess language learning ability by birth
2. Children learn language only through observation & imitation
3. Universal language faculty is present in every person
4. Language structures get imprinted in the minds of the children.

నోమ్ చామ్‌స్కీ ప్రకారం కింది వానిలో సరికాని ప్రవచనం

1. పిల్లలు పుట్టుకతోనే భాషను అభ్యసించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు
2. పిల్లలు కేవలం పరిశీలన, అనుకరణల ద్వారా భాషను అభ్యసిస్తారు
3. ప్రతి వ్యక్తిలో సార్వత్రిక భాషా విభాగం ఉంటుంది
4. భాషాపరమైన నిర్మాణాలు పిల్లవాని మేథస్సులో ముద్రించబడి ఉంటాయి

12. Psycho Social Development theory was proposed by

1. Sigmond Freud
2. Erickson
3. Bandura
4. B.F. Skinner

మనోసాంఘిక వికాస సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు

1. సిగ్మండ్ ఫ్రాయిడ్
2. ఎరిక్‌సన్
3. బండూరా
4. బి. ఎఫ్. స్కిన్నర్

13. "When a modifiable connection between situation and response is formed and is followed by satisfying state of affairs, that connection strengthens". This belongs to this law,

1. Law of readiness
2. Law of effect
3. Law of exercise
4. Law of multiple response

“పరిస్థితికి ప్రతిస్పందనకు మధ్య సంధానమేర్పడినప్పుడు సంతృప్తికరమైన స్థితి ఏర్పడితే ఆ సంధానం పటిష్టమవుతుంది.” ఇది ఈ నియమానికి చెందుతుంది.

1. సంసిద్ధతా నియమం
2. ఫలిత నియమం
3. అభ్యాస నియమం
4. బహుళ ప్రతిస్పందనా నియమం

14. As teachers punished Pavan without reason, he developed fear of teachers. Later Pavan joined in another school, where teachers never punished him. Gradually his fear of teachers disappeared. This is due to

1. Discontinuation of negative reinforcement
2. Spontaneous recovery
3. Higher order conditioning
4. Generalisation

ఉపాధ్యాయులు అకారణంగా దండించడం వలన ఉపాధ్యాయులంటే పవన్‌కు భయం ఏర్పడింది. తరువాత పవన్ వేరే పాఠశాలలో చేరినప్పుడు అక్కడ ఉపాధ్యాయులు ఎప్పుడూ దండించలేదు. దాంతో క్రమంగా అతనికి ఉపాధ్యాయులంటే ఉన్న భయం పోయింది. దీనికి కారణమైనది

1. ఋణాత్మక పునర్బలనాన్ని నిలిపివేయుట
2. అయత్నసిద్ధ స్వాస్థ్యము
3. ఉన్నత క్రమ నిబంధన
4. సామన్యీకరణం

15. In operant conditioning.

1. Stimulus is more important
2. Response to stimulus is more important
3. Role of learner is active
4. Reinforcement is not necessary

కార్యసాధక నిబంధనలో

1. ఉద్దీపనకు అధిక ప్రాధాన్యం
2. ఉద్దీపనకు చేసే ప్రతిస్పందనలు చాలా ముఖ్యం
3. అభ్యాసకుని పాత్ర క్రియాత్మకం
4. పునర్బలనం అవసరం లేదు

16. Ramu watched the action of an actor in a Cinema and started behaving similarly in real life. This is

1. Collaborative learning
2. Trial and error learning
3. Cooperartive learning
4. Observational learning

రాము ఒక సినిమాలోని నటుడి నటనను గమనించి తాను కూడా నిజజీవితంలో అలాగే ప్రవర్తించసాగాడు. ఇది

1. భాగస్వామ్య అభ్యసనం
2. యత్న దోష అభ్యసనం
3. సహకార అభ్యసనం
4. పరిశీలనాత్మక అభ్యసనం

17. A person who learnt to speak the word 'walk' want to learn to speak the word 'Talk'. Now the transfer of learning will be.

1. Positive transfer
2. Negative transfer
3. Zero transfer
4. Bilateral transfer

'walk' అనే పదాన్ని పలకడం నేర్చుకున్న వ్యక్తి 'Talk' అనే పదం నేర్చుకోదలిచాడు. ఇప్పుడు అభ్యసన బదలాయింపు

1. అనుకూల బదలాయింపు
2. ప్రతికూల బదలాయింపు
3. శూన్య బదలాయింపు
4. ద్విపార్శ్వ బదలాయింపు

18. Even though Avinash doesn't understand Hindi, he can accurately write answer to questions in Hindi.

The memory of Avinash is :

1. Short term memory
2. Sensory memory
3. Rote memory
4. Abnormal memory

అవినాష్‌కు హిందీ అర్థంకాకున్నా హిందీలోని ప్రశ్నలకు జవాబులను ఖచ్చితంగా రాయగలడు. అవినాష్ స్మృతి

1. స్వల్పకాల స్మృతి
2. సంవేదన స్మృతి
3. బట్టీ స్మృతి
4. అపసామాన్య స్మృతి

19. Tachistoscope is used to assess

1. Heart beat
2. Attitude
3. Memory span
4. Visual acuity

'టాచిస్టోస్కోప్'ను దీనిని అంచనా వేయటానికి ఉపయోగిస్తారు.

1. హృదయస్పందన
2. వైఖరి
3. స్మృతి విస్తృతి
4. దృష్టి స్పష్టత

20. According to ‘Maslov's theory of Hierarchy of needs’, immediately after satisfaction of physiological need, the person tries to satisfy

1. Esteem need
2. Safety need
3. Self actualisation need
4. Love and belongingness need

మాస్లోవ్ ‘అవసరాల అనుక్రమణిక సిద్ధాంతం’ ప్రకారం శారీరక అవసరాలు సంతృప్తి చెందిన వెంటనే వ్యక్తి సంతృప్తిపరచుకునేందుకు ప్రయత్నించే అవసరం

1. గుర్తింపు, గౌరవ అవసరం
2. రక్షణ అవసరం
3. ఆత్మప్రస్తావన అవసరం
4. ప్రేమ సంబంధిత అవసరం

21. The theory of identical elements was proposed by

1. W.C. Bagley
2. Charles Judd
3. E.L. Thorndike
4. Gestaltists

సమరూప మూలకాల సిద్ధాంతమును ప్రతిపాదించినవారు

1. W.C. బాగ్లే
2. చార్లెస్ జెడ్
3. E.L. థార్న్‌డైక్
4. గెస్టాల్ట్ వాదులు

22. In Vygotsky theory the following aspect of development gets neglected.

1. Social
2. Cultural
3. Biological
4. Linguistic

వైగోట్స్కీ సిద్ధాంతంలో వికాసానికి సంబంధించిన ఈ అంశమునకు ప్రాధాన్యత ఇవ్వలేదు.

1. సాంఘిక
2. సాంస్కృతిక
3. జీవసంబంధమైన
4. భాషాసంబంధమైన

23. The problematic condition due to involuntary movements of legs, hands, shoulders, mouth and other parts is.

1. Atoxia
2. Spasticity
3. Ethitosis
4. Rigidity

కాళ్ళు, చేతులు, భుజాలు, నోరు, ఇతర భాగాల్లో అసంకల్పిత కదలికలతో ఏర్పడే సమస్యాత్మక పరిస్థితి.

1. అటాక్సియా
2. స్పాస్టిసిటీ
3. ఎధిటోసిస్
4. అనమ్యత

24. A student habituated to drugs - The counseling procedure adopted to assist and encourage the student to analyse and to solve the issue by himself is:

1. Directive counselling
2. Non-Directive counselling
3. Eclictic counselling
4. Mixed counselling

మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడిన విద్యార్థికి తన సమస్యను విశ్లేషించుకుని, తానే పరిష్కరించుకునే విధంగా సహాయాన్ని, ప్రోత్సాహాన్ని అందించే మంత్రణ విధానం.

1. నిర్దేశక మంత్రణం
2. అనిర్దేశక మంత్రణం
3. శ్రేష్ఠగ్రహణ మంత్రణం
4. మిశ్రమ మంత్రణం

25. Last step in collaborative learning approach.

1. Feedback
2. Assessment
3. Reaching the goal
4. Identification of problem

సహభాగి అభ్యసన ఉపగమంలోని చివరి సోపానం

1. పరిపుష్ఠి
2. మదింపు
3. గమ్యాన్ని చేరడం
4. సమస్యను గుర్తించడం

26. Occurrence of a solution suddenly without any source for a problem is explained in Bruner's theory of instruction as,

1. Iconic method
2. Analytical thinking
3. Intuitive thinking
4. Enactive method

ఒక సమస్యకు ఆధారం లేకుండా హఠాత్తుగా వచ్చే పరిష్కారం బ్రూనర్ బోధనా సిద్ధాంతంలో ఇలా చెప్పబడింది.

1. చిత్ర ప్రతిమ పద్ధతి
2. విశ్లేషణాత్మక చింతన
3. అంతర్బుద్ధి చింతన
4. క్రియాత్మక పద్ధతి

27. The main aim of recapitulation in Herbartian steps is.

1. Testing previous knowledge.
2. Strengthening of concepts already learnt.
3. Introduction of concepts to be learnt.
4. Linking of previous and present concepts.

హెర్బర్ట్ సోపానాలలో 'పునర్విమర్శ' యొక్క ప్రధాన ఉద్దేశ్యం

1. పూర్వజ్ఞాన పరిశీలన
2. అభ్యసించిన భావనలను దృఢపరచడం
3. అభ్యసించవలసిన భావనలను పరిచయం చేయడం
4. పూర్వ, ప్రస్తుత భావనలను అనుసంధానం చేయడం

28. The type of leadership that provides equal opportunities to all the students and assists them to share their experience is.

1. Authoritarian leadership
2. Laissez faire leadership
3. Permissive leadership
4. Participatory leadership

విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించటం మరియు వారి అనుభవాలను పంచుకునే విధంగా సహాయం అందించడం జరిగే నాయకత్వ రకం

1. నిర్దేశిత నాయకత్వం
2. జోక్యరహిత నాయకత్వం
3. అనుమతి పూర్వక నాయకత్వం
4. సహభాగి నాయకత్వం

29. As per CCE, the teacher who is responsible to teach work experience and computer education.

1. Mathematics teacher
2. Science teacher
3. Language teacher
4. Social studies teacher

సి.సి.ఇ. ప్రకారం పని అనుభవం, కంప్యూటర్ విద్యాబోధనకు బాధ్యత వహించే ఉపాధ్యాయుడు

1. గణిత ఉపాధ్యాయుడు
2. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు
3. భాషోపాధ్యాయుడు
4. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు

30. This section of RTE Act-2009 prohibits the physical punishment and mental torture of children.

1. Section 19
2. Section 18
3. Section 17
4. Section 16

బాలలను శారీరకంగా శిక్షించడం, మానసికంగా వేధించడాన్ని నిషేధించిన విద్యాహక్కు చట్టం - 2009 సెక్షన్

1. సెక్షన్ 19
2. సెక్షన్ 18
3. సెక్షన్ 17
4. సెక్షన్ 16

# తెలుగు - పేపర్ - 2 - సెట్ - 7

**కింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

'భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్
భూషలుగావు పూరుషుని భూషితుఁజేయుఁ బవిత్రవాణి, వా
గ్భూషణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్.'

31. పై పద్యం ఆధారంగా మానవునకు నిజమైన అలంకారం

   1. తారహారములు
   2. పవిత్రవాణి
   3. కేశపాశం
   4. మృదుపుష్పాలు

32. మర్త్యులు - అంటే

   1. మానవులు
   2. దానవులు
   3. మహర్షులు
   4. మహాత్ములు

**కింది గద్యం చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

'ఆరాత్రి నేను భోజనం మానేసి డ్రాయింగ్ బోర్డ్ దగ్గరే పనిలో నిమగ్నున్నైపోయాను. మర్నాడు ఉదయం ఒక గంట మాత్రమే విరామం తీసుకొని ఏదో తిన్నాననిపించి మళ్ళా పనిలో పడ్డాను. ఆదివారం ఉదయానికి దాదాపుగా పని పూర్తి కావస్తుండగా హఠాత్తుగా ఎవరో అక్కడ మసిలినట్టుగా అనిపించింది. చూద్దునుగదా ప్రొఫెసర్ శ్రీనివాసన్. నన్ను కొంతదూరంనుంచీ పరికిస్తున్నాడు. ఆయన నా ప్రగతిని చూడడానికి జింఖానా నుండే నేరుగా తన టెన్నిస్ డ్రెస్‌లో వచ్చేసాడు. నా పనితీరు పరిశీలించాక ప్రొఫెసర్ శ్రీనివాసన్ నన్ను ఆప్యాయంగా కావిలించుకొని ప్రశంసాత్మకంగా వెన్నుతట్టాడు.'

33. పై పేరాలో ప్రొఫెసర్ శ్రీనివాసన్ పరిశీలించినది

    1. పనిని
    2. పనిలో ప్రగతిని
    3. పనితీరును
    4. డ్రాయింగ్‌బోర్డును

34. పై పేరాలో ప్రొఫెసర్ శ్రీనివాసన్ వచ్చిన సమయం

    1. ఉదయం
    2. మధ్యాహ్నం
    3. సాయంత్రం
    4. భోజనం మానినపుడు

35. 'శారద లేఖలు' - రాసినవారు

    1. కల్పలత
    2. సరోజినీదేవి
    3. శారద
    4. కనుపర్తి వరలక్ష్మమ్మ

36. జంఘాలశాస్త్రి అనువారు

1. సాక్షి

2. సాక్షి వ్యాసాలలో ఒక పాత్ర

3. తెలుగు పండితుడు

4. ఆంగ్లభాషా ప్రేమికుడు

37. ఎఱ్ఱన నృసింహపురాణంలో వెన్నెలను వర్ణించిన సందర్భం

1. హిరణ్యకశిపుని వనవిహారం

2. హిరణ్యాక్షుని వనవిహారం

3. నృసింహుని వనవిహారం

4. ప్రహ్లాదుని వనవిహారం

38. 'తెల్లని పావురాల్ని సరదాగా ఎగరేస్తుంది
చల్లని తల్లి చక్కని చెల్లి ఆమెపేరు శాంతి.'
- దేవరకొండ బాలగంగాధర తిలక్ రచించిన 'అమృతం కురిసిన రాత్రి' లోని ఈ వాక్యాలు సూచిస్తున్న భావన

1. సామాజిక చైతన్యం

2. శాంతి

3. క్రీడలు

4. నైతిక విలువలు

39. విమర్శదృష్టితో వ్యంగ్య, హాస్య ధోరణిలో వ్యాఖ్యానిస్తూ, ఎత్తిపొడుపుతో సాగే సాహితీ ప్రక్రియ

1. అధిక్షేప వ్యాసం

2. వ్యాసం

3. విమర్శ

4. తిట్లపురాణం

40. ఏనుగు లక్ష్మణకవి రచించిన గ్రంథం

1. సుమతీశతకం
2. రామేశ్వర మాహాత్మ్యము
3. కృష్ణపక్షం
4. రామాభ్యుదయం

41. 'కూరుచుండిన కొమ్మ
కొట్టుకొను వాజమ్మ
హితము వినడు కదమ్మ
ఓ కూనలమ్మ' - ఈ గేయంలోని సామెత

1. కొమ్మ కొట్టుకోవడం
2. వాజమ్మకు హితం చెప్పడం
3. హితం విననట్లు
4. కూర్చున్న కొమ్మను కొట్టుకున్నట్లు

42. తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోయింది - అంటే జాబు. అలాగే 'కిటకిట తలుపులు కిటారి తలుపులు ఎప్పుడు తీసిన చప్పుడు కావు' - అనే పొడుపుకు విడుపు

1. కిటికీ
2. కనురెప్పలు
3. పెదవులు
4. చేతులు

43. కంఠీరవము - అను మాటకు నానార్థాలు

1. సింహం, పావురం
2. సింహం, మృగరాజు
3. సింహం, సింగం
4. ఏనుగు, కరి

44. నక్షత్రం - అను మాటకు పర్యాయపదాలు

1. తార, ఆకాశం
2. తార, చుక్క
3. చుక్క, బిందువు
4. అశ్విని, భరణి

45. 'పున్నామ నరకం నుండి తప్పించువాడు' అను వ్యుత్పత్తికి ఆధారమైన పదం

1. కొడుకు
2. ఆత్మజుడు
3. పుత్రుడు
4. కుమారుడు

46. నిత్యము - వికృతిపదం

1. నిచ్చలు
2. ఎప్పుడు
3. ఎల్లపుడు
4. నితియము

47. అత్యుత్సాహము - సంధి విడదీసిన రూపం

1. అత్య + ఉత్సాహము
2. అతి + ఉత్సాహము
3. అత్యు + ఉత్సాహము
4. అత్యుత్స + అహము

48. 'బడిగేటు సగం మూసిఉంది. ప్రధానోపాధ్యాయులు గేటు దగ్గర నిలబడి ఉన్నారు.' ఈ వాక్యాలలోని విశేషణ పూర్వపద కర్మధారయ సమాస పదం

1. బడిగేటు
2. ప్రధానోపాధ్యాయులు
3. గేటుదగ్గర
4. నిలబడి

49. "నేను ఇడ్లీ తిని కాఫీ తాగాను." ఈ వాక్యం

1. సంయుక్త వాక్యం
2. సంశ్లిష్ట వాక్యం
3. సందేహాత్మక వాక్యం
4. ప్రార్థనాద్యర్థక వాక్యం

50. 'సానబెడితే వజ్రం కాంతిని వెదజల్లుతుంది' - ఈ వాక్యం

1. చేదర్థకం
2. తుమున్నర్థకం
3. ప్రశ్నార్థకం
4. నిషేధార్థకం

51. "మీ అతిథిసత్కారం, అన్నదానం నాకు తృప్తి కలిగించాయి" అన్నాడు వృద్ధుడు - ఈ వాక్యానికి పరోక్ష కథనం

1. మీ అతిథిసత్కారం, అన్నదానం తనకు తృప్తి కలిగించాయన్నాడు.
2. వారి అతిథిసత్కారం, అన్నదానం తనకు తృప్తి కలిగించాయన్నాడు వృద్ధుడు.
3. "వారి అతిథిసత్కారం, అన్నదానం తనకు తృప్తి కలిగించాయి"
4. వారి అతిథిసత్కారం, అన్నదానం నాకు తృప్తి కలిగించాయి అన్నాడు వృద్ధుడు.

52. కింది వానిలో ప్రాసనియమం ఉన్న పద్యం

1. తేటగీతి
2. ఆటవెలది
3. కందం
4. సీసం

53. కింది వాక్యాలలోని అలంకారం
'ఆత్రేయ మన సుకవి.
ఆత్రేయ మనసు కవి'

1. ముక్తపదగ్రస్తము
2. శ్లేష
3. యమకము
4. అర్థాంతరన్యాసము

54. ఒక గ్రంథాన్ని గ్రంథనేపథ్యాన్ని పరిచయం చేస్తూ రాసే ముందుమాట

1. కావ్యం
2. గ్రంథం
3. పీఠిక
4. గజల్

55. దేశభక్తి, త్యాగం, విశ్వమానవ సౌభ్రాతృత్వం వంటివి ప్రతిబింబించే విలువలు

1. వైయక్తిక విలువలు
2. సామాజిక విలువలు
3. సౌందర్యానుభవ విలువలు
4. వృత్తి విలువలు

56. విద్యార్థి ఒక్క గుక్కలో అర్థవంతంగా పలుకగలిగే పద సముదాయం

1. చూపుమేర
2. నయన విస్తృతి
3. పలుకుమేర
4. పఠనాభివృద్ధి

57. విద్యార్థులలో రసానుభూతి, ఆనందానుభూతి కలిగించే పద్యబోధనా పద్ధతి

1. ఖండపద్ధతి
2. పూర్ణపద్ధతి
3. పఠనపద్ధతి
4. ప్రశ్నోత్తరపద్ధతి

58. వాచకం ద్వారా సాధించిన సామర్థ్యాల ఆధారంగా స్వయం అధ్యయనం చేయడానికి, విస్తార పఠనాభివృద్ధికి తోడ్పడేది

1. ఉపవాచకం
2. కృషివాచకం
3. ఉక్తలేఖనం
4. పట్టికలు

59. ఉపాధ్యాయుడు తన బోధన సమర్థవంతంగా, అర్థవంతంగా, ఫలప్రదంగా ఉండడానికి ఉపయోగించేవి

1. దండనలు
2. సంస్థాగత ప్రణాళిక
3. విద్యాప్రణాళిక
4. బోధనోపకరణాలు

60. స్వల్ప వ్యవధిలో ఎలాంటి సంప్రదాయాలు పాటించకుండా నిర్వహించేది

1. పరీక్ష
2. మూల్యాంకనం
3. నికష
4. సంగ్రహణాత్మక మూల్యాంకనం

# English – Paper –II – Set - 7

61. A man from the village married her.

    The correct passive form for the sentence is:

    1. She was married a man from the village.
    2. She was married to a man from the village.
    3. She is married to a man from the village.
    4. She had been married to a man from the village.

62. She is in her final year at ………….. school.

    The correct article in the blank is:

    1. a
    2. an
    3. the
    4. No article is needed.

63. Kamala, her eldest daughter, a widow, got up reluctantly.

    The underlined part is:

    1. a noun clause
    2. an adverbial phrase
    3. a verbal phrase
    4. a noun phrase in apposition

64. The correct idiom among the four is.

    1. Thorn in flesh
    2. Thorn in body
    3. Thorn in foot
    4. Thorn in chest

65. Man did not weave the web of life.

The correct passive voice for the sentence is:

1. The web of life is not woven by man.
2. The web of life was not woven by man.
3. The web of life is not being woven by man.
4. The web of life has not been woven by man.

66. Science had already made ……….. impression on him.

The correct article in the blank is :

1. a
2. the
3. an
4. No article is needed.

67. The adjectival clauses are also called

1. the noun clauses.
2. the adverbial clauses.
3. the non defining relative clauses.
4. the defining relative clauses.

68. The ship …………. after sounding a loud horn.

The correct phrasal verb in the blank is:

1. set down
2. set off
3. set out
4. set for

69. If I had not worn my cloth of gold surcoat in battle like a fool ……

The correct main clause in the blank is:

1. that Burgundian soldier would never pull me back words off my horse.
2. that Burgundian soldier will never pull me backwards off my horse.
3. that Burgundian soldier would never have pulled me backwards off my horse.
4. that Burgundian soldier never pulls me backwards off my horse.

70. The complex sentence among the four is:

1. In life, everyman has turn obligations.
2. I was not born with a hunger to be free.
3. I knew that the oppressor must be liberated.
4. Freedom is indivisible.

71. The Headmaster said to Swami, "Why didn't you come to school yesterday?"

The correct reported speech for the above sentence is

1. The Headmaster asked Swami why he not came to school the previous day.
2. The Headmaster asked Swami why he had not come to school the previous day.
3. The Headmaster asked that he had not come to school the previous day.
4. The Headmaster told why he had not come to school the previous day.

72. The lake connects these cities.

The correct question for the statement is:

1. Do the lake connect these cities?
2. Is the lake connects these cities?
3. Has the lake connects these cities?
4. Does the lake connect these cities?

73. His advice …….. young scientists was to look at the world.

The correct preposition in the blank is.

1. for
2. by
3. to
4. with

74. India is one of the fastest developing countries in the world.

The correct comparative degree for the sentence is:

1. No other country in the world is as fast developing as India.
2. India is faster developing than many other countries in the world.
3. India is more fast developing than any other country in the world.
4. India is the most fast developing than most other countries in the world.

75. Mr. Bumble walked on with long <u>strides</u>.

The underlined part is:

1. an adjective
2. an adverb
3. a preposition
4. a noun

76. The master aimed a blow ……… Oliver's head with the ladle.

The correct preposition in the blank is:

1. on
2. by
3. at
4. from

77. Swami said, "I am speaking the truth, Sir."

The correct indirect speech for the sentence is:

1. Swami told respectfully that he was speaking the truth.
2. Swami replied respectfully that he was speaking the truth.
3. Swami has respectfully said that he was speaking the truth.
4. Swami had told respectfully that he was speaking the truth.

78. The correct question tag for the sentence "This is sad." is

1. is this ?
2. isn't this?
3. is it?
4. isn't it?

79. The proper subscription for all personal letters is:

1. Yours truly
2. Yours sincerely
3. Yours lovingly
4. Yours obediently

[ 80– 82] Read the following passage and choose the correct answers to the questions given after

English, like any other language is easy to learn with use, especially when it is at a young age. But the use entails a natural exposure of the child to the language. In India English learning and fluency would be possible only when at home and at school, the child is exposed to the use of the language when such conditions prevail, the child picks up fluency as well as the unconscious use of the language. In fact, there is no psychological differentiation between English as a foreign language and other languages spoken in India.

80. The passage is about.

1. The acquisition of the English language in the world.
2. The acquisition of the English language in India.
3. The Psychological differentiation between English as a foreign language and other languages spoken in India.
4. The unfavourable conditions prevailing in India for the acquisition of English.

81. The writer feels that.

1. English is a difficult language to learn.
2. A child learns English when he / she is exposed to the language at school.
3. English learning and fluency is possible only when a child is exposed to it at school and home.
4. Unconscious use of the English language is impossible in India.

82. The word that is used in the sense of 'involve' in the passage is

1. expose
2. prevail
3. entail
4. use

83. Read the following four parts of a sentence.

a. you cause a shortage of water and a change of rain fall patterns
b. the forested mountains were the source of water and the source of rain
c. and therefore people are not able to get food and water
d. so when you deforest

The correct order of the sentence should be:

1. b d a c
2. a c d b
3. c d b a
4. a b c d

84. Many times they will resort to <u>copy</u> the homework.

The underlined part can be corrected as:

1. copied
2. copies
3. copying
4. have copied

85. We use rising intonation in:

1. ordinary statements
2. 'wh' questions
3. commands
4. yes / no questions

86. Word formation in English involves the following procedure.

1. Affixation
2. Compounding
3. Blending
4. All the above

87. Knowing a language means, acquiring …..

1. grammatical competence
2. communicative competence
3. language proficiency
4. All the above

88. A prescriptive approach to grammar is not necessary while writing

1. a formal document
2. a cover letter for a job application
3. an email to your boss
4. a novel

89. The following has a short vowel phoneme:

1. too
2. saw
3. father
4. sit

90. Choose the word that has a stress:

1. object
2. should
3. were
4. them

91. The Non-Alignment Movement (NAM) emerged in this conference

1. Bandung conference -1955
2. Belgrade conference - 1961
3. Cairo conference - 1964
4. Namibia conference - 1974

అలీనోద్యమం ఆవిర్భవించిన సదస్సు ఏది

1. బాండుంగ్ సదస్సు - 1955
2. బెల్‌గ్రేడ్ సదస్సు - 1961
3. కైరో సదస్సు - 1964
4. నమీబియా సదస్సు - 1974

92. In order to achieve Germany unity,
The "policy of blood and Iron" was followed by

1. Bismark
2. Frederick - VII
3. William - I
4. Napoleon - I

జర్మనీ ఏకీకరణ సాధించడానికి 'రక్తపాత విధానాన్ని' అనుసరించినవారు

1. బిస్మార్క్
2. ఫ్రెడరిక్ - VII
3. విలియం - I
4. నెపోలియన్

93. The economist who suggested that 'the effective intervention of the government is required to meet the situation of economic depression was.

1. Adam Smith
2. Marshall
3. J.M. Keans
4. Karl Marx

ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభావవంతమైన, ప్రభుత్వ జోక్యం అవసరమని సూచించిన ఆర్థిక వేత్త.

1. ఆడమ్‌స్మిత్
2. మార్షల్
3. J.M. కీన్స్
4. కారల్ మార్క్స్

94. 'Long march' was led by

1. Chiang Kai shek
2. Mao zedong
3. Ho-Chi-minh
4. Jing - ping

లాంగ్ మార్చ్‌కి నాయకత్వం వహించిన వారు

1. చియాంగ్ కై షేక్
2. మావో జెడాంగ్
3. హోచి మిన్హ్
4. జింగ్ పింగ్

95. Minister, Government official, small farmer, ordinary citizen, everyone is under the same law. It means

1. Social equality
2. Equality of opportunity
3. Equal protection of law
4. Abolition of untouchability

మంత్రి, ప్రభుత్వాధికారి, చిన్న రైతు, సామాన్య పౌరుడు. ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం వర్తిస్తే, అది

1. సామాజిక సమానత్వం
2. అవకాశాలలో సమానత్వం
3. చట్టరక్షణలో సమానత్వం
4. అస్పృశ్యత నివారణ

96. Right to Education was made a part of 'Right to live' in this year.

విద్యాహక్కును 'జీవించే హక్కు'లో భాగంగా చేసిన సంవత్సరం

1. 2001
2. 2002
3. 2003
4. 2004

97. The parliament passed the 'Right of children to free and compulsory education act' in order to ensure that all children get quality education in the year.

పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందేలా చూడటానికి "ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య బాలల హక్కు" అనే చట్టాన్ని పార్లమెంటు చేసిన సంవత్సరం.

1. 2007
2. 2008
3. 2009
4. 2010

98. According to National Standard norms, the people who live in rural and urban areas are required to have the food that gives the following K. Cal of energy

1. Rural 2400 and Urban 2100 K. Cal
2. Rural 2100 and Urban 2400 K. Cal
3. Rural 2300 and Urban 2100 K. Cal
4. Rural 2100 and Urban 2300 K. Cal

పల్లె మరియు పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి ఇన్ని కిలోకాలరీల శక్తిని ఇచ్చే ఆహారం ప్రతీరోజు అవసరమని జాతీయ స్థాయిలో ప్రామాణికంగా నిర్ధారించారు.

1. పల్లె 2,400 మరియు పట్టణం 2,100 కిలోకాలరీలు
2. పల్లె 2,100 మరియు పట్టణం 2,400 కిలోకాలరీలు
3. పల్లె 2,300 మరియు పట్టణం 2,100 కిలోకాలరీలు
4. పల్లె 2,100 మరియు పట్టణం 2,300 కిలోకాలరీలు

99. The construction of Qutub Minar was completed by this ruler

1. Iltutmish
2. Qutubuddin Aibak
3. Shahjahan
4. Akbar

కుతుబ్ మినార్ కట్టడం వీరి పరిపాలనా కాలంలో పూర్తయింది

1. ఇల్‌టూట్ మిష్
2. కుతుబుద్దీన్ ఐబక్
3. షాజహాన్
4. అక్బర్

100. The odd one among the following is

1. Musi
2. Dindi
3. Thungabhadra
4. Chitravathi

కింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.

1. మూసీ
2. దిండి
3. తుంగభద్ర
4. చిత్రావతి

101. The Capital city of Andhra Sathavahana's was

1. Vijayanagaram
2. Dhanyakatakam
3. Pataliputram
4. Dwarasamudram

ఆంధ్ర శాతవాహనుల రాజధాని

1. విజయనగరం
2. ధాన్యకటకం
3. పాటలీపుత్రం
4. ద్వారసముద్రం

102. The Tribe that does not belong to Andhra Pradesh State

1. Savara
2. Gond
3. Chenchu
4. Khashi

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందని గిరిజన తెగ

1. సవరలు
2. గోండ్లు
3. చెంచులు
4. ఖాశీ

103. The retired British official who played an important role in establishing the Indian National Congress was.

1. Curzon
2. A.O. Hume
3. Mc – aley
4. R.C. Dutt

పదవీ విరమణ చేసిన ఈ బ్రిటీషు అధికారి భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించడంలో ప్రధానపాత్ర వహించారు

1. కర్జన్
2. ఎ.వో.హ్యూమ్
3. మెకాలే
4. ఆర్.సి.దత్

104. The first agitation taken up by Mahatma Ghandi in India was

1. Kaira protect movement
2. Satyagraha against Rowlatt Act
3. Ahmedabad textile workers agitation
4. Champaran campaign

మహాత్మా గాంధీ భారతదేశంలో చేపట్టిన తొలి ఆందోళన.

1. ఖైరా వ్యతిరేక ఉద్యమం
2. రౌలట్ చట్ట వ్యతిరేక సత్యాగ్రహం
3. అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె
4. చంపారన్ ఆందోళన

105. Match the following

| | | | |
|---|---|---|---|
| i) | River Indus | a) | Lohit |
| ii) | River Godavari | b) | Sutlej |
| iii) | River Brahmaputra | c) | Sabari |

1. i – b, ii – a, iii - c
2. i – b, ii – c, iii - a
3. i – c, ii – a, iii - b
4. i – a, ii – b, iii - c

కింది వాటిని జతపరుచుము

| | | | |
|---|---|---|---|
| i) | సింధూనది | a) | లోహిత్ |
| ii) | గోదావరినది | b) | సట్లెజ్ |
| iii) | బ్రహ్మపుత్రానది | c) | శబరి |

1. i – b, ii – a, iii - c
2. i – b, ii – c, iii - a
3. i – c, ii – a, iii - b
4. i – a, ii – b, iii – c

106. The powers given to Indian President are more similar to the powers of,

1. The king / queen of Britain
2. The President of North Korea
3. The President of America
4. The German Chancellor

భారత రాష్ట్రపతి అధికార పరిధిని ఈ దేశ పాలకుని హోదాతో పోల్చవచ్చు.

1. బ్రిటన్ రాజు/రాణి
2. ఉత్తరకొరియా అధ్యక్షుడు
3. అమెరికా అధ్యక్షుడు
4. జర్మనీ ఛాన్సలర్

107. The mismatched pair is

1. Jharkhand - Santhal Revolt
2. Uttarakhand - Forest revolt in Kumavoo
3. Komaram Bheem - Jal, Jangal, Jameen
4. Birsa Munda - Adilabad, Sankepally

కింది వానిలో సరికాని జతను గుర్తించండి.

1. జార్ఖండ్ - సంతాల్ తిరుగుబాటు
2. ఉత్తరాఖండ్ - కుమావూ తిరుగుబాటు
3. కొమరంభీం - జల్, జంగల్, జమీన్
4. బిర్సాముండా - ఆదిలాబాద్, సంకేపల్లి

108. 'Dictatorship of the proletariat' is not established in this country,

1. USSR
2. China
3. India
4. Vietnam and Cuba

శ్రామిక నియంతృత్వం వంటి రాజకీయ వ్యవస్థలు ఏర్పడని దేశం.

1. యు.ఎస్.ఎస్.ఆర్
2. చైనా
3. భారతదేశం
4. వియత్నాం, క్యూబా

109. The main reason for not getting the minimum required calorie food by the rural people is,

1. Illiteracy
2. Lack of power to purchase
3. Lack of health awareness
4. Having superstitions

గ్రామీణ ప్రజలు కావలసినంత కేలరీలనిచ్చే ఆహారాన్ని పొందలేక పోవడానికి, ప్రధాన కారణం.

1. నిరక్షరాస్యత
2. కొనుగోలు శక్తి లేకపోవడం
3. ఆరోగ్య స్పృహ లేకపోవడం
4. మూఢనమ్మకాలు కలిగి ఉండడం

110. Meira Paibi movement was started in this state

1. Assam
2. Manipur
3. Arunachal Pradesh
4. Meghalaya

మైరాపైబీ ఉద్యమం ఈ రాష్ట్రంలో మొదలైంది.

1. అస్సాం
2. మణిపూర్
3. అరుణాచల్ ప్రదేశ్
4. మేఘాలయ

111. Latin American countries are

1. Central American countries under the control of England and Spain

2. South American Countries under the control of France and Portugal

3. Central and South American brought under the control of England and France

4. Central and South American countries under the control of Spain and Portugal

లాటిన్ అమెరికా దేశాలనగా

1. ఇంగ్లండ్, స్పెయిన్ ఆధీనంలో ఉన్న మధ్య అమెరికా దేశాలు

2. ఫ్రాన్స్, పోర్చుగల్ ఆధీనంలో ఉన్న దక్షిణ అమెరికా దేశాలు

3. ఇంగ్లండ్, ఫ్రాన్సు ఆధీనంలో ఉన్న మధ్య, దక్షిణ అమెరికా దేశాలు

4. స్పెయిన్, పోర్చుగల్ ఆధీనంలో ఉన్న మధ్య, దక్షిణ అమెరికా దేశాలు

112. The Tribe that belongs to Odissa State,

1. Muria

2. Bhil

3. Savara

4. Kolam

కింది ఆదివాసీలలో ఒడిషా రాష్ట్రానికి చెందినవారు.

1. మురియా

2. భిల్

3. సవర

4. కొలాం

113. The first Chief Minister of Hyderabad state was

1. Osman Ali Khan
2. Burgula Rama Krishna Rao
3. Mohmmad Alikhan
4. Vishnuru Ramachadra Reddy

హైదరాబాద్ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి

1. ఉస్మాన్ అలీఖాన్
2. బూర్గుల రామకృష్ణారావు
3. మహ్మద్ అలీఖాన్
4. విస్నూరు రామచంద్రారెడ్డి

114. The Number of members in Indian Constituent Assembly was

భారత రాజ్యాంగ సభలో సభ్యుల సంఖ్య

1. 399
2. 356
3. 299
4. 369

115. A false statement regarding South West monsoon is

1. These winds come from the Arabian sea and flow towards Bay of Bengal.
2. These winds blow only in summer
3. They enter into Kerala and Andhra Pradesh in the beginning of June
4. These winds come from Bay of Bengal, blow towards Arabian sea

నైబుతి ఋతుపవనాలకు సంబంధించి సరికానిది.

1. అరేబియా సముద్రం నుండి వస్తూ బంగాళాఖాతం మీదుగా వీస్తున్నాయి.
2. వేసవికాలంలో మాత్రమే వీస్తాయి.
3. కేరళ, ఆంధ్రప్రదేశ్‌ల్లోకి జూన్ మొదట్లో ప్రవేశిస్తాయి.
4. బంగాళాఖాతం నుండి వస్తూ అరేబియా సముద్రం మీదుగా వీస్తున్నాయి.

116. This is not the role of Government officials

1. Contest in elections
2. Implementation of laws
3. Accountable to the Government
4. Accountable to the public

ప్రభుత్వాధికారుల పాత్ర కానిది.

1. ఎన్నికలలో పోటీ చేయడం.
2. చట్టాలు అమలు పరచడం.
3. ప్రభుత్వానికి బాధ్యత వహించడం.
4. ప్రజలకు బాధ్యత వహించడం.

117. Magadha had emerged as very powerful Kingdom among Mahajanapadas because.

A. Maghadha was closure to the forest

B. River Ganga and fertile lands

C. It has Iron ore deposits

D. It was nearer to the sea

1. Only A and B
2. A, B, D
3. A, B, C
4. All the above

మహాజనపదాలలో మగధ బలమైన రాజ్యంగా ఏర్పడడానికి కారణం.

A. అడవులు దగ్గరగా ఉండటం

B. గంగానది, సారవంతమైన భూములు

C. ఇనుప ఖనిజ నిక్షేపాలు కలిగి ఉండటం

D. సముద్రానికి దగ్గరగా ఉండటం

1. A, B లు మాత్రమే
2. A, B, D
3. A, B, C
4. పైవన్నీ

118. The similarity among the places Budagavi, Vemba Khandriga, Chintakunta, Kethavaram and Tenagala

1. Coastal regions
2. Ancient port cities
3. Ancient stone art sites
4. River valley regions

“బూదగవి, వెంబ ఖండ్రిగ, చింతకుంట, కేతవరం, తెనగల”
ఈ ప్రాంతాల సారూప్యత

1. తీర ప్రాంతాలు
2. ప్రాచీన రేవు పట్టణాలు
3. ప్రాచీన రాతి చిత్రకళా స్థావరాలు
4. నదీలోయ ప్రాంతాలు

119. The book 'Planned economy of India' was written by

1. Jawaharlal Nehru
2. M.N. Roy
3. S.N. Agarwal
4. Mokshagundam Visweswaraiah

“ప్లాన్డ్ ఎకానమీ ఆఫ్ ఇండియా” (Planned economy of India)
పుస్తక రచయిత

1. జవహర్ లాల్ నెహ్రూ
2. ఎమ్.ఎన్.రాయ్
3. ఎస్.ఎన్.అగర్వాల్
4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య

120. The term ' bio diversity' was coined by

1. Walter Rosen
2. Walter Rojar
3. Walter Roland
4. Walter Rojak

"జీవవైవిధ్యం" అన్న పదాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త.

1. వాల్టర్ రోసెన్
2. వాల్టర్ రోజర్
3. వాల్టర్ రోలాండ్
4. వాల్టర్ రోజాక్

121. The first Chairman of Legislative council of Andhra Pradesh (combined state)

1. Madapati Hanumantha Rao
2. Gottipati Brahmaiah
3. Pidathala Rangareddy
4. A.Chakrapani Yadav

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ తొలి ఛైర్మన్

1. మాడపాటి హనుమంతరావు
2. గొట్టిపాటి బ్రహ్మయ్య
3. పిడతల రంగారెడ్డి
4. ఎ. చక్రపాణి యాదవ్

122. The ancient Greek political philosopher who compared the state to be a living body

1. Garner
2. Gettle
3. Leacok
4. Aristotle

రాజ్యాన్ని సజీవమైన శరీరంతో పోల్చిన ప్రాచీన గ్రీకు రాజనీతి తత్త్వవేత్త

1. గార్నర్
2. గెటిల్
3. లీకాక్
4. అరిస్టాటిల్

123. The case in which judgment has been given that "certain provisions in the Indian constitution cannot be changed under any circumstances like the form of the government, federal character, welfare state etc" is

1. I.C. Golaknath Case
2. Kesavananda Bharathi case
3. Minerva Mills case
4. K.M. Nanavathi case

"ప్రభుత్వ రూపం, సమాఖ్యలక్షణం, సంక్షేమ రాజ్యం వంటి రాజ్యాంగంలోని అంశాలను ఎట్టి పరిస్థితులలోనూ సవరించడానికి వీలులేదని" తీర్పు చెప్పిన కేసు.

1. ఐ.సి. గోలక్‌నాథ్ కేస్
2. కేశవానంద భారతి కేస్
3. మినర్వామిల్స్ కేస్
4. కె.యమ్.నానావతి కేస్

124. The number of States and Union Territories in India as per State Reorganisation Committee - 1956

1. 20 States 6 U.Ts
2. 14 States 6 U.Ts
3. 25 States 7 U.Ts
4. 28 States 7 U.Ts

పార్లమెంటు ఆమోదించిన రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం-1956 ఆధారంగా భారతదేశంలో రాష్ట్రాలు - కేంద్రపాలిత ప్రాంతాలు

1. 20 రాష్ట్రాలు 6 కేంద్రపాలిత ప్రాంతాలు
2. 14 రాష్ట్రాలు 6 కేంద్రపాలిత ప్రాంతాలు
3. 25 రాష్ట్రాలు 7 కేంద్రపాలిత ప్రాంతాలు
4. 28 రాష్ట్రాలు 7 కేంద్రపాలిత ప్రాంతాలు

125. The result of Glorious revolution was

1. The powers of the king were restricted
2. The powers of king were became divine right
3. The power of parliament were restricted
4. Ministers were made responsible to the king

క్రింది వానిలో మహోన్నత విప్లవ ఫలితం

1. రాజు అధికారాలు పరిమితమయ్యాయి.
2. రాజు అధికారాలు దైవదత్తం అయినాయి.
3. పార్లమెంటు అధికారాలు పరిమితమయ్యాయి.
4. మంత్రులు రాజుకు జవాబుదారీ అయ్యారు.

126. The places which are part of Great Britain

1. Wales, Netherlands, Scotland, Ireland
2. England, Wales, Scotland, Ireland
3. Honover, Netherland, Scotland, England
4. Scotland, England, Wales, Piedmont

గ్రేట్ బ్రిటన్‌లో భాగమైన ప్రాంతాలు,

1. వేల్స్, నెదర్లాండ్స్, స్కాట్‌లాండ్, ఐర్లాండ్
2. ఇంగ్లండ్, వేల్స్, స్కాట్‌లాండ్, ఐర్లాండ్
3. హోనోవర్, నెదర్లాండ్స్, స్కాట్‌లాండ్, ఇంగ్లండ్
4. స్కాట్‌లాండ్, ఇంగ్లండ్, వేల్స్, పీడ్మాంట్

127. The aspect not covered under RTE Act- 2009 is

1. No child shall be subjected to physical punishment or mental harassment.
2. Eligible candidates alone shall be appointed as teachers.
3. Child should be enrolled into his age specific class.
4. Board examination shall be conducted to the children after the completion of elementary education.

RTE చట్టం 2009 లోని అంశం కానిది.

1. ఏ ఒక్క పిల్లవాడు శారీరకంగా, మానసికంగా హింసించబడరాదు.
2. అర్హులైనవారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
3. పిల్లలను వారి వయసుకు తగిన తరగతిలో చేర్పించాలి.
4. ఎలిమెంటరీ విద్య పూర్తయిన తరువాత పిల్లలకు బోర్డు పరీక్షలు నిర్వహించాలి.

128. The person who is not related to Brahma Samaj

1. Devendranath Tagore
2. Keshav Chandra Sen
3. Raja Ram Mohan Ray
4. Swami Dayanada Saraswati

కింది వారిలో బ్రహ్మ సమాజంతో సంబంధంలేనివారు

1. దేవేంద్రనాథ్ ఠాగూర్
2. కేశవ చంద్రసేన్
3. రాజా రామ మోహన్‌రాయ్
4. స్వామి దయానంద సరస్వతి

129. The desert located in Southern side of Africa

1. Kalahari desert
2. Sahara desert
3. Sonaran desert
4. Petagonian desert

ఆఫ్రికాకు దక్షిణ దిక్కున కల ఎడారి.

1. కలహారి ఎడారి
2. సహారా ఎడారి
3. సోనారన్ ఎడారి
4. పెటగోనియా ఎడారి

130. Match the following

| | | |
|---|---|---|
| i) | Veera saivam | a) Guru Nanak |
| ii) | Sufee cult | b) Basavanna |
| iii) | Vaggeyakara | c) Khwaja Moinuddin Chisti |
| iv) | Sikh religion | d) Kancharla Gopanna |

కింది వాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| i) | వీరశైవం | a) గురునానక్ |
| ii) | సుఫీతత్వం | b) బసవన్న |
| iii) | వాగ్గేయకారుడు | c) ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టి |
| iv) | సిక్కుమతం | d) కంచర్ల గోపన్న |

1. i - a, ii - d, iii - c, iv - b
2. i - b, ii - a, iii - c, iv - d
3. i - b, ii - c, iii - d, iv - a
4. i - a, ii - d iii - b, iv - c

131. Sangama literature belongs to this language

1. Kannada
2. Telugu
3. Malayalam
4. Tamil

సంగమ వాఙ్మయం ఈ భాషకు చెందినది.

1. కన్నడ
2. తెలుగు
3. మళయాళం
4. తమిళం

132. The Ancient book on Surgery

1. Charaka Samhita
2. Sushrutha Samhita
3. Raja Tarangini
4. Aryabhatiyam

శస్త్రచికిత్సకు సంబంధించిన ప్రాచీన గ్రంథం.

1. చరక సంహిత
2. శుశ్రుత సంహిత
3. రాజ తరంగిణి
4. ఆర్యభటీయం

133. Gutenburg of Germany invented

1. Steam engine
2. Printing machine
3. Power loom
4. Spinning Jenney

గూటెన్‌బర్గ్ అనే జర్మనీ దేశస్తుడు కనుగొన్నది

1. ఆవిరి యంత్రం
2. ముద్రణా యంత్రం
3. మర మగ్గము
4. నూలు వడికే యంత్రము

134. Telegraph, a part of industrial revolution, was designed by

1. Alexander Bell
2. Philip Reis
3. Samuel Mores
4. Thomas Edison

పారిశ్రామిక విప్లవంలో భాగమైన టెలిగ్రాఫ్‌కి రూపకల్పన చేసినవారు

1. అలెగ్జాండర్ బెల్
2. ఫిలిప్ రీస్
3. శామ్యూల్ మోర్స్
4. థామస్ ఎడిసన్

135. Sarkaria Commission is related to

1. Central State relations
2. Election procedure of Central Government
3. Organization of State Legislative Assembly
4. Formation of State Legislative Council

సర్కారియా కమీషన్ దీనికి సంబంధించినది

1. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు
2. కేంద్రప్రభుత్వ ఎన్నికల విధానం
3. రాష్ట్ర శాసనసభ వ్యవస్థీకరణ
4. రాష్ట్ర విధాన పరిషత్ ఏర్పాటు

136. Balwant Rai Mehta committee was asked to observe,

1. Reforms relating to education
2. matters related to revenue receipts
3. matters related to district administration
4. failure of the community development programme

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని పరిశీలించమని కోరిన అంశము

1. విద్యా సంబంధమైన సంస్కరణలు
2. రెవెన్యూ వసూలుకు సంబంధించిన అంశాలు
3. జిల్లా పరిపాలనకు సంబంధించిన అంశాలు
4. సమాజాభివృద్ధి పథక వైఫల్యాల గురించి

137. The sector that is called as 'invisible trade' is

1. Electricity sector
2. Education sector
3. Insurance sector
4. Tourism sector

'అదృశ్య వాణిజ్యం' అని పిలువబడే రంగం

1. విద్యుత్ రంగం
2. విద్యా రంగం
3. భీమా రంగం
4. పర్యాటక రంగం

138. The number of subsectors in "Technology vision -2020" are

టెక్నాలజీ విజన్ - 2020 లోని ఉపరంగాల సంఖ్య

1. 18
2. 16
3. 17
4. 19

139. According to NCF-2005 one of the following theme is not in Social Sciences

1. Diversity of the Earth
2. Production, utility and lively hood
3. Political systems and Governance
4. Agriculture and animal husbandry

NCF-2005 ప్రకారం సాంఘికశాస్త్ర ఇతివృత్తాలలో లేనిది

1. భూమి వైవిధ్యం
2. ఉత్పత్తి, వినిమయం, జీవనాధారాలు
3. రాజకీయ వ్యవస్థలు, పరిపాలన
4. వ్యవసాయం, పశుసంపద

140. The problem solving capacity of a student who utilizes his knowledge and understanding in needy situations is known as

1. Application
2. Knowledge
3. Skill
4. Understanding

విద్యార్థి తాను నేర్చుకొని, అవగాహన చేసుకున్న జ్ఞానాన్ని అవసరమైన సందర్భాలలో ఉపయోగించి సమస్యా పరిష్కారం చేయడం

1. వినియోగం
2. జ్ఞానం
3. నైపుణ్యం
4. అవగాహన

141. Formulation of principles by observing, comparing and generalizing different examples is.

1. Inductive method
2. Deductive method
3. Problem solving method
4. Heuristic method

వివిధ ఉదాహరణలను పరిశీలించి, పోల్చుకొని, సాధారణీకరించి సూత్రాలను రూపొందించడం అనేది

1. నిగమన పద్ధతి
2. ఆగమన పద్ధతి
3. సమస్యా పరిష్కార పద్ధతి
4. అన్వేషణ పద్ధతి

142. Child centered teaching method is

1. Lecture method
2. Socialised recitation method
3. Story method
4. Source method

విద్యార్థి కేంద్రీకృత బోధన పద్ధతి

1. ఉపన్యాస పద్ధతి
2. సాంఘీకృత ఉద్గార పద్ధతి
3. కథాపద్ధతి
4. మూలాధార పద్ధతి

143. The tools that are used to assess the academic standard 'information skills' among students is.

1. Project reports
2. Oral tests
3. Anecdotes
4. Questionnaires

విద్యార్థులలో 'సమాచార సేకరణ' అనే విద్యాప్రమాణాన్ని మదింపు చేయుటకు ఉపకరించే సాధనాలు

1. ప్రాజెక్టు నివేదికలు
2. మౌఖిక పరీక్షలు
3. అనెక్ డోట్స్
4. ప్రశ్నావళులు

144. The nature and concepts of Sociology- Educational Sociology - Social Science are represented through a graph that contains Circles and inner circles – This type of graph is

1. Pie graphs (circle graph)
2. Pictorial graph
3. Venn graph
4. Bar graph

సామాజిక శాస్త్రం - విద్యాసామాజిక శాస్త్రం - సాంఘికశాస్త్రంల విషయ సంబంధ అంశాలు, వాటి స్వభావం - ప్రాధాన్యతలను ఒక బాహ్యావృత్తంలో అంతర్ వృత్తాలతో సూచించిన దానిని ఈరకపు గ్రాఫ్‌గా చెప్పవచ్చు

1. వృత్త గ్రాఫ్
2. రేఖాచిత్ర గ్రాఫ్
3. వెన్ గ్రాఫ్
4. కమ్మీ గ్రాఫ్

145. The marks allotted to slip test in formative assessment

నిర్మాణాత్మక మూల్యాంకనంలో లఘు పరీక్షకు (slip test) కేటాయించిన మార్కులు

1. 10
2. 20
3. 30
4. 15

146. RTE Act 2009 section 17 (1) is related to

1. Children should not be abused physically and mentally
2. Free and compulsory primary education
3. Providing quality education
4. Collection of capitation fee

RTE 2009 సెక్షన్ 17(1) దీనికి సంబంధించినది

1. బాలలను శారీరక, మానసిక వేదింపులకు గురిచేయరాదు
2. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య
3. నాణ్యమైన విద్య అందుబాటు
4. క్యాపిటేషన్ రుసుము వసూలు చేయడం

147. This is a compulsory activity to complete the teaching learning process

1. Evaluation
2. Informing marks
3. Progress cards
4. Remedial teaching

'బోధనాభ్యసన ప్రక్రియ' సంపూర్ణం కావటానికి ఈ ప్రక్రియ తప్పనిసరి

1. మూల్యాంకనం
2. మార్కులను తెలియజేయటం
3. ప్రోగ్రెస్ కార్డులు
4. నివారణాత్మక బోధన

148. The fundamental principle that says that the selection of a project in project method shall be in such a way that it should inculcate values, attitudes and aptitudes among the children

1. Principle of reality
2. Principle of objectivity
3. Principle of utility
4. Principle of experience

చేపట్టబోయే ప్రాజెక్టు విద్యార్థులలో విలువలు, వైఖరులు, అభిరుచులు పెంపొందించేదిగా ఉండాలి అని చెప్పే ప్రాజెక్టు పద్ధతిలోని ప్రాథమిక సూత్రం

1. వాస్తవికతా సూత్రం
2. ఉద్దేశ సూత్రం
3. ఉపయుక్త సూత్రం
4. అనుభవ సూత్రం

149. Respecting the opinion of the child, freedom of expression comes under this type of child rights

1. Right to live
2. Right to develop
3. Right to participate
4. Right for protection

'బాలల అభిప్రాయాలను మన్నించటం - భావవ్యక్తీకరణ స్వేచ్ఛ' ఇది ఈరకమైన బాలల హక్కు

1. జీవించే హక్కు
2. అభివృద్ధి హక్కు
3. భాగస్వామ్య హక్కు
4. రక్షణ హక్కు

150. The reason for backwardness of students in learning is.

1. Lack of punishment
2. Lack of opportunity for rote learning
3. Teaching is not based on the individual differences
4. Making the students to learn the questions which are at the end of the lesson only.

అభ్యసనలో విద్యార్థులు వెనుకబడుటకు కారణం

1. దండన లేకపోవటం
2. బట్టీపట్టడానికి అవకాశం లేకపోవటం
3. విద్యార్థుల వైయుక్తిక బేధాలను అనుసరించి బోధన చేయకపోవటం
4. విద్యార్థులలో పాఠ్యాంశం చివరన ఉన్న ప్రశ్నలను మాత్రమే చదివించటం